క్లుప్తంగా

ఆరుగురిపై బైండోవర్ కేసులు



తహసీల్దార్ ముందు హాజరుపరిచిన రౌడీషీటర్లు

హనుమంతునిపాడు: వివిధ గ్రామాలకు చెందిన ఆరుగురిపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు ఎస్సై ఎం మాధవరావు తెలిపారు. గ్రామాల్లో తగాదాలు అలజడులు సృష్టిస్తున్న వారిని గుర్తించి వారిపై బైండోవర్ కేసులు నమోదు చేశామన్నారు. రౌడీషీటర్లను తహసీల్దార్ దిలీప్‌కుమార్ ముందు హాజరుపరిచామన్నారు.

26న కనిగిరిలో జాబ్‌మేళా

కనిగిరి రూరల్: ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ, జిల్లా ఉపాధి కార్యాలయం, సీడాప్, కనిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలల ఆధ్వర్యంలో ఈ నెల 26న స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు స్కిల్ హబ్ కో ఆర్డినేటర్ ఆర్ బెనర్జీ తెలిపారు. జాబ్‌మేళాను 19 నుంచి 30 ఏళ్ల మధ్య వయసున్న నిరుద్యోగ, యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎంపికైన అభ్యర్థులకు రూ.14వేల నుంచి రూ.40 వేల వరకు జీతాలు ఉంటాయని చెప్పారు. పూర్తి వివరాలకు 8008822821 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

భవిత కేంద్రం తనిఖీ



భవిత కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న ఐఈ కోఆర్డినేటర్

కనిగిరి రూరల్: స్థానిక భవితా కేంద్రాన్ని ఐఈ కో ఆర్డినేటర్ ఎం రమేష్ బుధవారం తనిఖీ చేశారు. అనంతరం కేంద్రంలో విద్యార్థులకు జరుగుతున్న విద్యా బోధన తీరును అడిగి తెలుసుకున్నారు. పిల్లల సామర్థ్యాన్ని, విద్యా విధానాన్ని పరిశీలించారు. రికార్డులు పరిశీలించారు. అలాగే చింతలపాలెం హెచ్‌పీ ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. విద్యా ప్రవేశ్ ఎన్ లైన్ టెస్ట్‌ను పరిశీలించారు. ఎంఈఓలు డీవీ సుబ్బారావు, యువీ నారాయణరెడ్డి, ఐఈఆర్టీలు సైమన్, కె.గోపాలకృష్ణ పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం



వార్డుల్లో పర్యటిస్తున్న చైర్మన్ గఫార్

కనిగిరి రూరల్: పరిసరాల పరిశుభ్రతతోనే మంచి ఆరోగ్యం లభిస్తోందని మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అన్నారు. స్థానిక పదో వార్డులో సమస్య పరిష్కారం కార్యక్రమంలో భాగంగా బుధవారం చైర్మన్ గఫార్, కౌన్సిలర్ దాసరి మురళీ పర్యటించారు. స్థానికులు పారిశుధ్యం, వీధిలైట్లు, కాలువ నిర్మాణాలు, తదితర సమస్యలను చైర్మన్‌కు విన్నవించారు. తక్షణ చర్యగా వార్డులో రహదారికి ఇరువైపులా ఉన్న చిల్లచెట్లను జేసీబీతో తొలగించారు. కౌన్సిలర్ దాసరి మురళీ, ఏఈ కోటేశ్వరరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఎస్‌కే నాయబ్ రసూల్, శానిటరీ సెక్రటరీ లక్ష్మీ పాల్గొన్నారు.

విద్యార్థులకు పోటీలు



వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

పీసీపల్లి: పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్సై కోటయ్య ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. సైబర్ నేరాలపై అవగాహన, నియంత్రణలో యువత పాత్ర అనే అంశంపై పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ చదువుకున్న ప్రతి ఒక్కరూ నేరాల గురించి, సమాజం గురించి అవగాహన కలిగి ఉండాలన్నారు. పోటీల్లో తొలి మూడుస్థానాల్లో నిలిచిన వారికి ఈ నెల 31న బహుమతులు అందజేస్తామన్నారు.

హనుమంతునిపాడు: పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా స్థానిక కస్తూర్బాగాంధీ పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఎస్సై ఎం మాధవరావు విద్యార్థులతో మాట్లాడారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది బ్రహ్మయ్య, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

నిబద్ధతతో పనిచేస్తే తగిన గుర్తింపు

కనిగిరి రూరల్: ఏ వృత్తిలోనైనా నిబద్ధతతో పనిచేస్తే తగిన గుర్తింపు వస్తుందని హెచ్‌ఎం విజయలక్ష్మి అన్నారు. స్థానిక జెడ్పీ బాలికోన్నత పాఠశాలలో హిందీ ఉపాధ్యాయురాలు మల్లెల నాగభూషణమ్మ ఉద్యోగ విరమణ సన్మాన సభ నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు దిల్షాద్ బేగం, చంద్రశేఖర రెడ్డి, బషీరున్నీసా, గౌతిమి, కళావతి, కె.అనూరాధ, వి.రంగారెడ్డి, కిరణ్, శేషు, టి.రమణారెడ్డి, సత్య గోపాల్ పాల్గొన్నారు.

ప్రమాదం అంచున ప్రయాణం



అట్లేరు వాగు వంతెనకు పెచ్చులు ఊడిపోయి బయటకు కనిపిస్తున్న ఇనుప చువ్వలు



భారీ వర్షాలకు వంతెన పై ప్రవహిస్తున్న నీరు(ఫైల్)

- శిథిలావస్థకు చేరిన అట్లేరు వంతెన
- బలహీనంగా మారి బీటలు వారిన పిల్లర్లు
- రక్షణ గోడలు లేకపోవడంతో ప్రమాదాలు

కొండపి:

మండల పరిధిలోని అట్లేరు వంతెన ప్రమాదకరంగా మారింది. పూర్తిగా శిథిలావస్థకు చేరడంతో ఎప్పుడు కూలుతుందోనని ప్రయాణికులు, పాదచారులు ఆందోళన చెందే పరిస్థితి నెలకొంది. కొండపి నుంచి అనకర్లపూడి మీదుగా ఒంగోలు, చిలంకూరు, చీమకుర్తి వెళ్లే రహదారిలో ఈ అట్లేరు వంతెన ఉంది. అట్లేరువాగుపై 30 ఏళ్ల క్రితం ఈ వంతెన నిర్మించారు. అయితే ప్రస్తుతం పూర్తిగా శిథిలావస్థకు చేరడం, నిర్వహణ కొరవడంతో శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా మారింది. భారీ వాహనాలు వెళ్లే సమయంలో వంతెనపై ప్రకంపనలు వస్తున్నాయని ప్రయాణికులు వాపోతున్నారు. దీంతో వంతెన కూలిపోతుందేమోనని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

వంతెన ఎంతో కీలకం.

కొండపి నుంచి అట్లేరు మీదుగా పలు మండలాలు వెళ్లేందుకు కొండపి అట్లేరు చప్టా ఎంతో కీలకమైంది.ఒంగోలు, మర్రిచెట్లపాలెం, చీమకుర్తి సంతనూతలపాడు వైపు నిత్యం వందలాది వాహనాలు, వేలాది మంది ప్రజలు ఈ చప్టాపై రాకపోకలు సాగిస్తుంటారు. ఇంత ముఖ్యమైన వంతెన విషయంలో సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. వంతెనను నిర్మించి సుమారు 30 ఏళ్లు కావడంతో పిల్లర్లు పట్టు కోల్పోయి బీటలు వాలుతున్నాయి. వంతెనపై ఇరువైపులా నిర్మించిన రక్షణ గోడల స్తంభాలు పూర్తిగా విరిగిపోయాయి. భారీ వాహనాలు ప్రయాణించే సమయంలో భూమి కంపించినట్లుగా ప్రకంపనలు వస్తున్నాయి. అధికారులు పట్టించుకోకపోవడంతో వంతెన కు ముప్పు ఏర్పడిందని ఈ దారిలో ప్రయాణించే ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ వంతెన కూలిపోతే ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడతారు. కొండపి వంతెనను పటిష్టం చేయాలని అధికారులను, ప్రజాప్రతినిధులను వాహనదారులు కోరుకుంటున్నారు.

నివేదిక పంపించాం:

వంతెన శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా మారింది. మరమ్మతుల కోసం అధికారులకు నివేదిక పంపించా. నిధులు మంజూరైన వెంటనే పనులు ప్రారంభించి వీలైనంత త్వరగా పూర్తి చేసేలా చూస్తాం.

దీప్తి, ఆర్‌అండ్‌బీ ఏఈ

వంతెనపై కనిపించని రక్షణ గోడలు



రక్షణ గోడలు లేని అట్లేరు వంతెన

ఇటీవల వాయుగుండం ప్రభావంతో భారీ వర్షాలు కురిశాయి. భారీ వర్షాలకు అట్లేరు వాగు ఉప్పొంగి, పొందిన మీద ప్రవహించింది. వాగు ప్రవహించే సమయంలో రక్షణ గోడలు లేకపోవడంతో వాగు ఎంత మేర ఉందో ప్రజలకు అర్థం కాలేదు. రక్షణ గోడలు అనుకొని విపత్తు సంభవించే సమయాల్లో అవి ప్రమాదం నుంచి కాపాడతాయని పలువురు అభిప్రాయపడుతున్నారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



మాట్లాడుతున్న పీసీ కేశవరావు

కనిగిరి రూరల్: మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ హెల్పర్ యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక మున్సిపల్ ఆఫీసు వద్ద నిరసన ర్యాలీ, ధర్నా చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకుడు పీసీ కేశవరావు మాట్లాడుతూ మార్కాపురంలో అక్రమంగా తొలగించిన మున్సిపల్ కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని, 16 రోజుల సమ్మె కాలానికి మున్సిపల్ కార్మికుల వేతనాలు చెల్లించాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కనిగిరి మున్సిపాలిటీలో 60 వేల జనాభకనుగుణంగా 20 వార్డుల్లో పారిశుధ్య కార్మికుల సంఖ్యను పెంచాలని, కరోనా సమయంలో సేవలు అందించిన పారిశుధ్య కార్మికులకు వేతనాలు చెల్లించాలని, వారి ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలని, పీఎఫ్ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం కమిషనర్ డానియల్ జోసఫ్‌కు వినతిపత్రం అందచేశారు. యూనియన్ నాయకులు సీహెచ్ ప్రసాద్, ఓబయ్య, అక్కయ్య, రవి, ఆనంద్, ఎలీషా, రవణమ్మ, అంకమ్మ, రోజమ్మ తదితరులు పాల్గొన్నారు.

పోరాటాలకు సిద్ధం కావాలి



మాట్లాడుతున్న సీహెచ్ పవన్ కుమార్

కనిగిరి రూరల్: చదువు కై పోరాడు.. చదువుతూ పోరాడు అనే నినాదంతో విద్యార్థులు నేటి సమాజంలోని రుగ్మతలపై రాజీలేని పోరాటాలకు సిద్ధం కావాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు సీహెచ్ పవన్‌కుమార్ అన్నారు. పట్టణంలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల్లో అఖిల భారత విద్యార్థి సమాఖ్య కళాశాల సమావేశాలు, సభ్యత్వ నమోదును బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సీహెచ్ పవన్‌కుమార్ మాట్లాడుతూ నూతన విద్య విధానాన్ని వ్యతిరేకిస్తూ విద్యా హక్కుల కోసం పోరాటాలు చేద్దామని పిలుపునిచ్చారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా మహాసభలు నవంబర్ 5న జరుగుతాయని తెలిపారు. నియోజకవర్గ, మండల, పట్టణ, మహాసభల్లో విద్యార్థులంతా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. నాయకులు సురేస్, తాహీద్, భాగ్య తదితరులు పాల్గొన్నారు.

నిరంతర కృషితో ఉజ్వల భవిష్యత్



ప్రశంసాపత్రాలు అందుకున్న విద్యార్థులతో ఉపాధ్యాయులు

పీసీపల్లి: విద్యార్థి దశలో కష్టపడి నిరంతరం కృషి చేస్తే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని ఎంఈఓ లు శ్రీనివాసచారి, సంజీవ్ అన్నారు, స్థానిక కస్తూర్బా పాఠశాలలో చదువులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను బుధవారం అభినందించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్ పునాదులు వేసుకునే కేంద్రాలే విద్యాలయాలు. ఆర్థిక కారణాలతో విద్యార్థులు మధ్యలో చదువుమానుకోకూడదనే సంకల్పంతో పేద విద్యార్థుల బంగారు భవిష్యత్‌కు తోడ్పాటునందిస్తున్న మార్కాపురం రాంభూపాల్ రెడ్డి అభినందనీయులని మండల విద్యాధికారులు తెలిపాశారు. పది, ఇంటర్‌లో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలు అందజేశారు. విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు మార్కాపురం రామ్భూపాల్‌రెడ్డి, ప్రిన్సిపాల్ బి. సుజాత, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

రౌడీషీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలి



టంగుటూరులో కౌన్సెలింగ్ ఇస్తున్న ఎస్సై

పొన్నలూరు: రౌడీషీటర్లు నేర ప్రవృత్తిని విడనాడి సత్ప్రవర్తనతో మెలగాలని ఎస్సై కె. అనుక్ కోరారు. స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణలో బుధవారం రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్సై అనుక్ మాట్లాడుతూ గ్రామాల్లో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. బెయిల్‌పై బయట ఉన్న వారు మళ్లీ నేరాలకు పాల్పడితే బెయిల్ రద్దయ్యే అవకాశం ఉంటుందన్నారు. సంఘ విద్రోహ కార్యకలాపాలకు దూరంగా ఉండాలన్నారు. మంచి జీవితం గడపాలనుకునే వారు ఎలాంటి గొడవలకు దిగకూడదన్నారు.

టంగుటూరు: చట్ట వ్యతిరేక కార్యక్రమాల్లో పాల్గొంటే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై నాగమల్లేశ్వరరావు అన్నారు. స్థానిక పోలీస్‌స్టేషన్లో బుధవారం రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ ఇచ్చారు. సమాజానికి ఇబ్బంది కలిగించే పనులు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

విత్తనశుద్ధిపై అవగాహన అవసరం



పడమటి కట్టకిందపల్లెలో రైతులకు సూచనలిస్తున్న ఏఓ రాధ



పెదరాజుపాలెంలో వరిపైరును పరిశీలిస్తున్న ఏడీఏ ఇ.వెంకటరమణ



రైతులతో మాట్లాడుతున్న ఏఓ విజయ్‌కుమార్

పామూరు: పంటలను ఆశించే తెగుళ్ల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయశాఖాధికారి కంచం రాధ అన్నారు. మండలంలోని చిలంకూరు, పడమటి కట్టకిందపల్లె గ్రామాల్లో పొలంపిలుస్తోంది నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు సాగులో మెళకువలు వివరించారు. అనంతరం కందిపైరు, బత్తాయి, వరి, మినుము తోటలను పరిశీలించి వాటిని ఆశించే తెగుళ్ల గురించి వివరించారు. సర్పంచ్ బద్దిపూడి శారమ్మ, మార్కు, ఉపసర్పంచ్ కోడూరి రామసుబ్బారెడ్డి, వీఏఏ, రైతులు పాల్గొన్నారు.

కనిగిరి రూరల్: ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏఓ జ్యోత్స్నాదేవి అన్నారు. మండలంలోని బొమ్మిరెడ్డిపల్లి, పునుగోడు, రైతు సేవా కేంద్రాల పరిధిలోని గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది నిర్వహించారు. రైతులు అధికారుల సూచనలు సలహాలు పాటించాలన్నారు. రబీ సీజన్ ప్రారంభమైనందున శనగ విత్తనాలకోసం రిజిస్ట్రేషన్లు చేసుకోవాలని తెలిపారు. ఏఎంసీ సిబ్బంది జి.లక్ష్మి, వ్యవసాయ సహాయకులు తాతపూడి రాజశేఖర్, వాసి భరత్, పశువర్ధక సహాయకులు బత్తుల పవన్ కళ్యాణ్, చింతలపూడి సాగర్ పాల్గొన్నారు.

సీఎస్‌పురం(పామూరు): శనగ, మినుము పంటల్లో విత్తన శుద్ధిపై రైతులు అవగాహన పెంపొందించుకోవాలని కనిగిరి ఏడీఏ ఇ.వి.రమణ అన్నారు. మండలంలోని కంభంపాడు, పెదరాజుపాలెం గ్రామాల్లో బుధవారం పొలంపిలుస్తోంది నిర్వహించారు. వరి, కంది, మినుము పంటలను పరిశీలించి తెగుళ్ల నివారణకు పిచికారీ చేయాల్సిన మందులను వివరించారు. ఎంపీహెచ్ఓ కే.కుసుమ, ఏఈఓ పి.శ్రీనివాసులు, వీఏఏ యం.రాజశేఖర్, ఐ.అఖిల్, రైతులు పాల్గొన్నారు.

కొండపి: రైతులు సాగు చేసే పంటలకు ప్రీమియం తప్పక చెల్లించాలని వ్యవసాయాధికారి డి.విజయ్‌కుమార్ అన్నారు. మండలంలోని వెన్నూరు, కట్టుబడిపాలెంలలో పొలం పిలుస్తోంది నిర్వహించారు. సర్పంచ్ సంధ్యారాణి, వ్యవసాయ సహాయకులు కొండలరావు, శ్రీకాంత్, ఎంపీఏఓజి సుజాత, పశు సంవర్ధక సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

టంగుటూరు: మండలంలోని టంగుటూరు, ఆలకూరపాడు గ్రామాల్లో పొలం పిలుస్తోంది నిర్వహించారు. వ్యవసాయాధికారి స్వర్ణలత శనగలు, వరి, జొన్న, మినుము, ఎండుమిర్చి, మొక్కజొన్న పంటలు బీమా పరిధిలోకి వస్తాయన్నారు. రైతులు డిసెంబర్ లోగా ప్రీమియం చెల్లించాలన్నారు. మత్స్యశాఖ సహాయకులు సోమేశ్వరరావు, వ్యవసాయ సహాయకులు శృతి, ప్రభాకర్‌రావు, లింగారావు పాల్గొన్నారు.

కుక్కల బెడద తీర్చాలని వినతి



పామూరు ఈఓకు వినతిపత్రం అందజేస్తున్న వార్డు సభ్యులు, నాయకులు

పామూరు: పామూరులో కుక్కల బెడద తీవ్రంగా ఉందని, కుక్కల బెడదను తక్షణం నివారించాలని పామూరు పంచాయతీ వార్డు సభ్యులు ఉప్పలపాటి హరిబాబు ఆధ్వర్యంలో ఈఓ గంగిరెడ్డి అరవిందకు బుధవారం వినతిపత్రం అందజేశారు. రాత్రిళ్లు వెళ్లే వారిని కుక్కలు తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నామని పేర్కొన్నారు. మెంటా నరసింహారావు, పందిటి హరీష్, సాంబయ్య, మోసె, శ్రీనివాసులు ఉన్నారు.

ప్రతి రైతు మొక్కలు నాటాలి

టంగుటూరు: రైతులంతా విధిగా మొక్కలు నాటాలని వేలం నిర్వహణాధికారి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని ఆలకూరపాడులో రైతులకు టేకు, నేరేడు, మారేడు, ఉసిరి మొక్కలను బుధవారం పంపిణీ చేశారు. అనంతరం జిల్లా పరిషత్ విద్యార్థులకు మొక్కలు సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆలకూరపాడు పొగాకు రైతులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, పొగాకు బోర్డు క్షేత్ర అధికారి, క్షేత్ర సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థుల సామర్థ్యాల పరిశీలన

కనిగిరి రూరల్: మున్సిపాలిటీ పరిధిలోని మాచవరం ఎంపీయూపీ పాఠశాలలో విద్యా ప్రవేశ్ పోస్ట్ టెస్ట్ కార్యక్రమం జరిగింది. ఎస్‌సీటీఈ అసోసియేట్ ప్రొఫెసర్ రష్మీ విద్యార్థుల సామర్థ్యాలు పరిశీలించారు. కార్యక్రమంలో ఆర్పీలు సృజన, శ్రీలత, హెచ్‌ఎం సందాని బాషా, ఉపాధ్యాయులు శ్రీనివాసులరెడ్డి, విజయలక్ష్మి, రమేంద్ర, శ్రీనివాసులు, సిద్ధారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టపాసుల విక్రయాలకు అనుమతి తప్పనిసరి

పొన్నలూరు: దీపావళి పండుగను పురస్కరించుకొని మండలంలో టపాసుల విక్రయాలకు పోలీసుల నుంచి తప్పక అనుమతులు తీసుకోవాలని ఎస్సై కె అనుక్ తెలిపారు. విక్రయదారులు వ్యక్తిగత పత్రాలతో ముందుగా స్థానిక మీసేవాలో దరఖాస్తు చేసుకోని ఆ తరువాత పోలీసుల నుంచి అనుమతి పొందాలన్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఎవరైనా టపాసులు విక్రయిస్తే చట్ట పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా మండల ప్రజలు సంతోషంగా దీపావళి పండుగను జరుపుకోవాలన్నారు.

రైతుల భూ సమస్యలు పరిష్కరిస్తాం



వీకే కండ్రికలో అర్జీ స్వీకరిస్తున్న తహసీల్దార్ పుల్లారావు



కనుమళ్లలో మాట్లాడుతున్న తహశీల్దార్ రవి

పొన్నలూరు: రెవెన్యూ గ్రామసభలు ద్వారా గ్రామాల్లోని రైతుల భూ సమస్యలను పరిష్కరిస్తామని తహసీల్దార్ పుల్లారావు పేర్కొన్నారు. మండలంలోని వీకే కండ్రికలో బుధవారం రెవెన్యూ గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా పలు రకాల భూ సమస్యలపై రైతులు 27 అర్జీలు సమర్పించారు. రీ సర్వే డీటీ కె వెంకటేశ్వరరావు, ఆర్ఐ నరసయ్య, సర్వేయర్ రమేష్ చంద్ర, రైతులు పాల్గొన్నారు.

సింగరాయకొండ: భూముల రీసర్వేకు సంబంధించి నిర్వహించిన గ్రామసభలో 68 అర్జీలు వచ్చినట్లు తహశీల్దార్ టి.రవి తెలిపారు. మండలంలోని కనుమళ్ల పంచాయతీ కార్యాలయంలో బుధవారం భూముల రీసర్వే పై గ్రామసభ నిర్వహించారు. తహశీల్దార్ టి.రవి మాట్లాడుతూ ఈ గ్రామసభలో జాయింట్ ఎల్‌పిఎం నంబర్లకు సంబంధించి 20 అర్జీలు, భూమి కొలతల్లో అవకతవకలకు సంబంధించి 21 అర్జీలు, ఆన్‌లైన్ కోసం 27 అర్జీలు వచ్చాయని వివరించారు. సర్పంచ్ మలినేని ఇందిర, సర్వేయర్ బ్రహ్మం, సిబ్బంది పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: మండలంలోని నీలకంఠాపురంలో గ్రామసభ నిర్వహించారు. గ్రామసభకు రైతుల నుంచి 46 అర్జీలు వచ్చాయన్నారు. వాటిని పరిశీలించి పరిష్కరిస్తామని తహసీల్దార్ దిలీప్‌కుమార్ తెలిపారు. డీటీ కె.కిషోర్‌రెడ్డి, సర్వేయర్ రమణయ్య, వీఆర్‌ఓలు, సర్వేయర్లు పాల్గొన్నారు.

అధికారులు బాధ్యతగా పనిచేయాలి



సీఎస్‌పురంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర

సీఎస్‌పురం(పామూరు): ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయంగా అధికారులు బాధ్యతగా పనిచేయాలని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ప్రజాదర్బార్ నిర్వహించారు. కార్యాలయాలకు వచ్చే వారిని తిప్పుకోవడం సరికాదన్నారు. అధికారులు చిత్తశుద్ధితో పనిచేసి అర్హులందరికీ పథకాలు అందేలా చూడాలన్నారు. భూసమస్యలు పరిష్కారంపై ప్రత్యేకదృష్టి సారించాలని తహసీల్దార్‌కు సూచించారు. నివేశనా స్థలాలు ఇవ్వాలని, రోడ్లు, విద్యుత్ సమస్యలు, డ్రైనేజ్ సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రాలు ఇవ్వగా త్వరితగతిన సమస్యలు పరిష్కరించాలని అధికారులకు సూచించారు. డీఎల్‌డీఓ శ్రీనివాసులురెడ్డి, తహసీల్దార్ మంజునాథరెడ్డి, ఎంపీడీఓ షేక్.ఖాదర్‌బీ, పీఆర్ డీఈఈ శ్రీధర్‌రెడ్డి, వివిధశాఖల అధికారులు, ప్రజాప్రతినిదులు, నాయకులు పాల్గొన్నారు.

తెగుళ్లపై అప్రమత్తంగా ఉండండి



నర్సరీలను పరిశీలిస్తున్న శాస్త్రవేత్త వెంకటేశ్వరరావు

కొండపి: అధిక వర్షాలలో పొగాకు నర్సరీ యజమానులు తెగుళ్ల వ్యాప్తి చెందకుండా జాగ్రత్తలు తీసుకోవాలి పొగాకు శాస్త్రవేత్త వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక పొగాకు వేలంకేంద్రం ఆవరణలో నర్సరీ యజమానులకు, పొగాకు రైతులకు బుధవారం శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా నర్సరీ యజమానులు ప్రస్తుతం ఎదుర్కొంటున్న వివిధ రకాలైన సమస్యలు కుళ్లు తెగులు, బొబ్బ తెగులు, కలుపు వంటి సమస్యలు వాటి పరిష్కార మార్గాలను రైతులకు వివరించారు. వేలం నిర్వహణ అధికారి సునీల్ కుమార్ మాట్లాడుతూ రైతులు ఇచ్చిన కోటా మేరకే పొగాకు పండించాలని, నూతనంగా అనధికారిక బ్యారెన్లు నిర్మించరాదన్నారు. సిఫార్సు చేసిన అధిక దిగుబడినిచ్చే వంగడాలను మాత్రమే సాగు చేయాలని సూచించారు. పొగాకుతో పాటు ప్రత్యామ్నాయ పంటలైన శనగ, మిరప, కంది మొదలైన పంటలు పండించడం వల్ల మార్కెట్‌లో ఒడిదుడుకులు ఎదురైనా రైతులు ఆర్థికంగా నిలదొక్కుకుంటారన్నారు. తొలుత పెరిదేపి, కొండపి గ్రామాల్లోని నర్సరీలను పరిశీలించారు. ఐటీసీ మార్కెటింగ్ మేనేజర్ ప్రవీణ్కుమార్, చంద్రశేఖర్‌రెడ్డి, పోలిశెట్టి కంపెనీ మేనేజర్ ఏ.రామాంజనేయులు, బీపీఐ మేనేజర్ శ్రీనివాస్, సుంకర సాయి శ్యామల, పొగాకు బోర్డ్ సిబ్బంది పాల్గొన్నారు

కష్టపడితే ఉన్నత శిఖరాలకు



మాట్లాడుతున్న ఎస్సై నాగమల్లేశ్వరరావు

టంగుటూరు: విద్యార్థి దశలో కష్టపడితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని ఎస్సై నాగమల్లేశ్వరరావు అన్నారు. స్థానిక పోతుల చెంచయ్య మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులతో ఆయన మాట్లాడారు. విద్యార్థుల పట్ల ఎవరైనా అసభ్యంగా ప్రవర్తిస్తే స్వయంగా నాకు ఫోన్ చేసి తెలియజేయాలన్నారు. స్కూల్ పిల్లలకు సెల్‌ఫోన్, మోటార్ సైకిల్‌తో కళాశాలలోకి అనుమతి లేదని, ఎవరైనా కనిపిస్తే వారి పట్ల శాఖాపర చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం కళాశాల సిబ్బంది ఎస్సైను సన్మానించారు. ప్రిన్సిపాల్ చక్రపాణి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

మద్యంతాగి వాహనాలు నడిపితే చర్యలు

కనిగిరి రూరల్: మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు ఉంటాయని ఎస్సై తుళ్లూరు శ్రీరాం తెలిపారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. మద్యం సేవించి వాహనం నడుపుతున్న పట్టణానికి చెందిన పి.బాలకేశవులను డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుకుని కోర్టుకు హాజరు పరచామన్నారు. ఈ మేరకు సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ పోలురాజు రూ.3వేల జరిమానా, 3 రోజుల జైలుశిక్ష విధించినట్లు తెలిపారు. బాలకేశవులను దరిశి సబ్ జైలుకు రిమాండ్‌కు పంపినట్లు వెల్లడించారు.